# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి సంపుటి: 09 సంచిక :230 ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ తేది: ఆదివారం 17-11-2024 పేజీలు:4 వెల: 2.00


## కొత్త జంటతో సహా ఏడుగురి ప్రాణం తీసిన పొగమంచు

లక్నో :పొగమంచు ఏడుగురి ప్రాణాలు తీసింది. అప్పుడే పెళ్లి చేసుకుని వస్తున్న జంట కూడా మరణించిన వారిలో ఉన్నారు.. ఉత్తరప్రదేశ్‌లోని బిజ్నోర్‌లో ఈ ఉదయం జరిగిందీ విషాదం. ఝార?ండ్‌లోని వధువ ఇంట నిన్న సాయంత్రం వివాహమైంది. అనంతరం వాహనంలో ధాంపూర్‌లోని తిబ్డి గ్రామంలో నివాసముంటున్న మగ పెళ్లివారి కుటుంబం జార?ండ్‌కు చెందిన వధువుతో కలిసి మిని వ్యాన్ లో ఇంటికి తిరిగి వస్తుండగా ముందు వెళ్తున్న టెంపోను ఢీకొంది. ఈ ప్రమాదంలో ఈ రెండు వాహనాలు రెండూ పక్కనే ఉన్న లోయలోకి పడిపోయాయి. ప్రమాద సమయంలో వధూవరులు, అత్తమామలు, వరుడి సోదరుడు సహా వాహనంలో 11 మంది ఉన్నారు. ప్రమాదంలో నవదంపతులతోపాటు వారి కుటుంబంలోని మరో నలుగురు ప్రాణాలు కోల్పోయారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు.పొగమంచు కమ్మేయడంతో బాధితులు ప్రయాణిస్తున్న వాహనానికి ముందు వెళ్తున్న టెంపో కనిపించకపోవడంతో ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు నిర్ధారించారు.

# గుజరాత్ గులాంలుగా మారారు..



ముంబై:శిండే.. అజిత్ పవార్ గుజరాత్ గులాంలుగా మారారని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మహారాష్ట్ర చంద్రాపూర్ నియోజవర్గం గుగ్గాస్ లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేసిందని తెలిపారు. ?మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామన్నారు. ఏడాది కాలంలో తెలంగాణలో 50 వేల ప్రభుత్వ ఉద్యోగాలిచ్చామని క్లారిటీ ఇచ్చారు. ఈ దేశంలో గుజరాత్ సహా ఏ రాష్ట్రంలోనూ ఏడాది కాలంలో 50 వేల ఉద్యోగాలు ఇవ్వలేదన్నారు.మహారాష్ట్రలో ప్రజా తీర్పును ఏక్ నాథ్ శిండేఅజిత్ పవార్ కాలరాశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శిండే.. అజిత్ పవార్ గుజరాత్ గులాంలుగా మారారని కీలక వ్యాఖ్యలు చేశారు. చంద్రాపూర్ లో కాంగ్రెస్ అభ్యర్థి ప్రవీణ్ పడ్ వేకర్ ను 50 వేల మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఇక్కడ ప్రవీణ్ ను గెలిపిస్తే మీకు ఇక్కడ ఒక అన్న ఉంటారు హైదరాబాద్ లో మరో అన్నగా నేను ఉంటా అన్నారు. ఇక రేపు ఇక రెండోరోజు ఆదివారం ఉదయం నాగ్‌పూర్ నుంచి నాందేడ్ చేరుకుంటారు. నయగావ్, భోకర్??, షోలాపూర్? నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు. ప్రచారం అనంతరం అక్కడి నుంచి మళ్లీ హైదరాబాద్ కు తిరిగి రానున్నట్లు తెలుస్తుంది.ఈ నెల 20న జరగనున్న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అధికార మహాయుతి, ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ కూటమి మధ్య హెూరాహెూరీ పోరు సాగుతోంది. ఈ నేపథ్యంలో అధికార ఎన్డీయే కూటమి, విపక్ష ఇండియా కూటమి గెలుపు కోసం శతవిధాలా ప్రయత్నిస్తున్నాయి. కాంగ్రెస్ తరపున ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తదితరులు ప్రచారం చేస్తున్నారు. ఎన్డీయే కూటమి తరపున ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హెూంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ప్రచారం చేస్తున్నారు.తెలుగువారు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్‌కు చెందిన రాష్ట్ర మంత్రులు, ఎంపీలు ప్రచారంలో పాల్గొంటున్నారు. ఎన్డీయే నుంచి కేంద్రమంత్రులు జి.కిషన్ రెడ్డి, బండి సంజయ్ ప్రచారంలో సందడి చేశారు. తెలుగు ప్రజలు ఎక్కువగా ఉండే ముంబైలో బీజేపీ నేతలు తమ మిత్రపక్షం ఏపీ సీఎం చంద్రబాబు బాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌లను ప్రచారానికి ఆహ్వానించారు. ఈనేపథ్యంలో నేడు పవన్ కళ్యాణ్ ప్రచారం చేపట్టారు.

# రైతులు ఆదాయం వచ్చే పంటలు వేయండి..



హైదరాబాద్, రైతులు సన్న ధాన్యం పండిస్తున్నారు.. ఆదాయం వచ్చే పంటలు వేయాలని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కార్తీక మాసం సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ ఆలయంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. వేములవాడ ఆలయ అభివృద్ధి కోసం ఇప్పటికే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోయామన్నారు. ప్రజా పాలన ప్రభుత్వం సంవత్సరం పూర్తి చేసుకుంటుందన్నారు. తెలంగాణ ఏర్పడినప్పుడు ధనిక రాష్ట్రంగా ఉంటే మాకు అధికారంలోకి వచ్చేటప్పటికి ఏడున్నర లక్షల కోట్ల అప్పు చేసిందన్నారు. ఎక్కడ భూములు అమ్మకుండా ఇబ్బందులు పెట్టకుండా సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. ప్రభుత్వ పథకాలు ఆర్టీసీ ఉచిత బస్సు,10 లక్షల ఆరోగ్య శ్రీ, 200 యూనిట్ల విద్యుత్ ,500 కి గ్యాస్ అందిస్తున్నామన్నారు. త్వరలోనే ఇందిరమ్మ ఇళ్లు లబ్దిదారులను ప్రకటిస్తామన్నారు.రైతులకు 2 లక్షల లోపు రుణమాఫీ అయింది%ొ% 2 లక్షల పైన ఉన్న వారికి 2 లక్షల వరకు రుణమాఫీ జరుగుతుందని తెలిపారు. వడ్ల కొనుగోలు లో డిఫాల్టర్ లేని వాళ్ళ నుండి ఇబ్బందులు లేవు.. వడ్ల కొనుగోలు ఇబ్బందులు లేకుండా అన్ని జాగ్రత్త చర్యలు చేపట్టామన్నారు. డిఫాల్టర్ లకు ధాన్యం ఇవ్వందం లేదు మీరు గత బకాయిలు చెల్లించాలన్నారు. మీరు డి ఫాల్టర్ నుండి రెగ్యులర్ గా రైతు ల దగ్గర ధాన్యం తీసుకోవాలని తెలిపారు. రైతులు కొనుగోలు చేసిన ధాన్యం కొంత ఇబ్బంది అయిందన్నారు. సన్న ధాన్యానికి 500 బోనస్ ఇస్తున్నామన్నారు. రైతులు సన్న ధాన్యం పండిస్తున్నారని అన్నారు. ఆదాయం వచ్చే పంటలు వేయాలన్నారు. ఈనెల 19న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్ఇ వరంగల్ లో మహిళా సదస్సు ద్వార పెద్ద కార్యక్రమం చేపడుతుందన్నారు. ఈనెల 20న వేములవాడలో దర్శనం ఆలయ అభివృద్ధి కార్యక్రమాలు ఉంటాయన్నారు. చివరి వారంలో మహబూబ్ నగర్ లో రైతు కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.ప్రజలు స్వచ్ఛందంగా భాగస్వామ్యులు కావాలన్నారు. అధికారులు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే అభిప్రాయాన్ని అడుగుతున్నారన్నారు. మేము ఎక్కడ నియంతృత్వంగా వ్యవహరించడం లేదని తెలిపారు. ప్రజాస్వామ్య పద్ధతి లో వ్యవహరిస్తున్నం%ొ% గతంలో మీరు సభ ను కూడా నడిపించలేదు.. మేము తెల్లవార్లూ వరకు నడిపించామన్నారు. కిషన్ రెడ్డి కేంద్ర మంత్రి అయి ఉండి అధికారి నీ కొట్టడం తప్పే..కానీ అరెస్టు చేస్తారా అంటున్నారు..? అని మండిపడ్డారు. సర్వే లో ఎక్కడ ఇబ్బందులు లేవు..సజావుగా సాగుతుందన్నారు. ఇది ఎక్స్ రే లాగ సామాజిక రుగ్మతలు తొలగించడానికి ఉపయోగపడుతుందన్నారు. నేను కేంద్ర మంత్రి బండి సంజయ్ లాగ అరెస్టు చేస్తం..జైల్లో పెడుతున్నాం అని చెప్పడం లేదన్నారు. చట్టం తన పని తాను చేసుకుపోతుందని తెలిపారు. వేములవాడ ఆలయ అభివృద్ధి బోర్డు ఉంది.. అథారిటీ ఉన్నప్పుడు ట్రస్ట్ వేయడానికి లేదన్నారు. న్యాయ పరంగా ఆలోచన చేస్తున్నామన్నారు. దక్షిణ కాశీ పెద భక్తులు అధికంగా వస్తారన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి యాక్షన్ ప్లాన్ తో వస్తున్నారు.. ప్రజలు స్వాగతించాలన్నారు.

# కేసీఆర్ అంటే ఒక వ్యక్తి కాదు.. బీఆర్ఎస్ అంటే ఒక సామాన్య శక్తి కాదు

హైదరాబాద్ : కేసీఆర్ అంటే ఒక వ్యక్తి కాదు.. బీఆర్ఎస్ అంటే ఒక సామాన్య శక్తి కాదు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ఇవాళ బీఆర్ఎస్ పార్టీకి పల్లెల్లో, పట్టణాల్లో లక్షలాది మంది కార్యకర్తలు ఉన్నారని కేటీఆర్ తెలిపారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని పలువురు కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్ పార్టీలో చేరిన సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు.మీ అందరికీ రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు తెలుసు. ఏ జరుగుతోందో మీకు తెలుసు. మీకు ఒక్క విషయం ప్రత్యేకంగా గుర్తు చేస్తున్నాను. రాష్ట్ర ఏర్పడిన సమయంలో హైదరాబాద్‌లో ముఖ్యంగా రాజేంద్ర నగర్‌తో పాటు పలు నియోజకవర్గాల్లో అనుమానాలు ఉండేది. హైదరాబాద్‌కు పెట్టుబడులు రావు.. ఉన్న పెట్టుబడులు తరలిపోతాయి.. అభివృద్ధి కుంటుపడతది.. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతింటది. హిందూ %-% ముస్లింల మధ్య గొడవలు జరుగుతాయని ప్రచారాలు జరుగుతుండేవి. కానీ కేసీఆర్ నాయకత్వంలో అభివృద్ధి మన కులంగా, సంక్షేమమే మన మతంగా అందర్నీ కలుపుకొని పోయి సమపాలల్లో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించారు. ఆ విధంగా పదేండ్లు నాటి సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని పరిపాలించారు. దీంతో అన్ని రంగాల్లో తెలంగాణ దేశానికి రోల్‌మోడల్‌గా నిలిచిందని కేటీఆర్ గుర్తు చేశారు.ఎమ్మెల్యేలు పార్టీని వదిలిపెట్టిపోయినా.. పదవుల కోసం పోయినా మేం మాత్రం మీతో ఉంటామని పార్టీని వదిలిపెట్టకుండా ఉన్న గులాబీ సైనికులకు శిరసు వంచి నమస్కరిస్తున్నాను. కష్టాలు అందరికి వస్తాయి. గెలుపోటములు కొత్తకాదు. 2001లో కేసీఆర్ పార్టీ పెట్టినప్పుడు ఆయన వెంట పిడికెడు మంది ఉండే.



ఇవాళ లక్షలాది కార్యకర్తలు ఉన్నారు. పల్లె పట్టణాల్లో బీఆర్ఎస్ పార్టీ విస్తరించింది. కేసీఆర్ అంటే ఒక వ్యక్తి కాదు.. బీఆర్ఎస్ అంటే ఒక సామాన్య శక్తి కాదు. కొందరు పిచ్చి కలలు కంటున్నారు. కేసీఆర్, బీఆర్ఎస్‌ను ఫినిష్ చేస్తా అని రేవంత్ రెడ్డి అంటున్నారు. నీలాగా ఈ 24 ఏండ్లలో చాలా మంది ప్రగ్భలాలు పలికారు.. పిచ్చి ప్రేలాపనలు చేశారు. కేసీఆర్‌ను ఫినిష్ చేస్తా అన్నవారే ఫినిష్ అయ్యారు. చరిత్రలోకి తొంగి చూడాలని రేవంత్‌ను కోరారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కేసీఆర్ నడుం బిగించకపోతే ఇవాళ సీఎంగా రేవంత్ ఉంటుండేనా అని ఆలోచించాలి. అధికారం, పదవులు తాత్కాలికం. కానీ ప్రజల గుండెల్లో స్థానం శాశ్వతంగా ఉంటుంది. అది కేసీఆర్‌కు మాత్రమే సొంతమనే మాట విజ్ఞప్తి చేస్తున్నాను అని కేటీఆర్ పేర్కొన్నారు.

# చంద్రబాబు ఇంట్లో తీవ్ర విషాదం, చికిత్స పొందుతూ సోదరుడు రామ్మూర్తి నాయుడు కన్నుమూత



హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇంట్లో విషాదం చోటుచేసుకుంది. చంద్రబాబు సోదరుడు, చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు కన్నుమూశారు. హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కార్డియాక్ అరెస్ట్ కావడంతో శనివారం ఉదయం రామ్మూర్తి నాయుడు తుదిశ్వాస విడిచారని సమాచారం. మాజీ ఎమ్మెల్యే రామ్మూర్తి నాయుడు తనయుడే టాలీవుడ్ హీరో నారా రోహిత్ అని అందరికీ తెలిసిందే.

అన్ని కార్యక్రమాలు రద్దు చేసుకుని హైదరాబాద్‌కు

ఏపీ సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటనలో బిజీబిజీగా ఉన్నారు. అయితే తమ్ముడు రామ్మూర్తి నాయుడు ఆరోగ్యం విషమంగా ఉందని తెలియగానే ఢిల్లీ, మహారాష్ట్ర లోని అన్నీ కార్యక్రమాలు రద్దు చేసుకున్నారు. అనంతరం సోదరుడు నారా రామ్మూర్తి నాయుడు మరణవార్త తెలియగానే సీఎం చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నేటి మధ్యాహ్నం ఢిల్లీ నుంచి బయలుదేరి 3.30 కి బేగంపేట ఎయిర్ పోర్టుకు చంద్రబాబు చేరుకోనున్నారు. అక్కడి నుంచి గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రికి చంద్రబాబు వెళ్లనున్నారని అధికారులు తెలిపారు. చిన్నాన్న ఆరోగ్య పరిస్థితి విషమించిందని తెలియగానే ఏపీ మంత్రి నారా లోకేష్ తన కార్యక్రమాలు రద్దు చేసుకుని హైదరాబాద్ కు వచ్చారు. గచ్చిబౌలిలోని ఆసుపత్రికి వెళ్లి సోదరుడు నారా రోహిత్, కుటుంబసభ్యులను పరామర్శించారు.

1994లో ఎమ్మెల్యేగా ఎన్నిక

నారా కర్జురనాయుడు, అమ్మన్నమ్మ దంపతుల పెద్ద కుమారుడు చంద్రబాబు కాగా, రెండో కుమారుడు నారా రామ్మూర్తి నాయుడు. వీరి స్వస్థలం ఉమ్మడి చిత్తూరు జిల్లాలో నారావారిపల్లె.సోదరుడు చంద్రబాబు పార్టీ టీడీపీలో కీలకంగా మారుతున్న సమయంలో రామ్మూర్తి నాయుడు టీడీపీ నుంచి అసెంబ్లీకి పోటీ చేశారు. 1994 ఎన్నికల్లో చంద్రగిరి నుంచి పోటీచేసి ఎమ్మెల్యేగా గెలిచారు. ఆ తర్వాత ఎన్నికల్లో ఓటమి చెందగా, రామ్మూర్తి నాయుడు రాజకీయాల నుంచి వైదొలిగారు. రామ్మూర్తి నాయుడుకు సంతానం నారా రోహిత్, నారా గిరీష్ ఉన్నారు.

# ఉగ్రవాదులు భారత్‌ను భయ పెట్టలేరు.. ఎందుకంటే..



న్యూఢిల్లీ,ప్రధాని నరేంద్ర మోడీ పాకిస్థాన్‌కు పరోక్షంగా సవాల్ విసిరారు. ఉగ్రవాదులు తమ ఇళ్లలో కూడా సురక్షితంగా ఉండలేకపోతున్నారన్నారు. భయం భయంగా జీవించాల్సిన పరిస్థితి ఏర్పడిందని మోడీ అన్నారు.శనివారం హిందూస్థాన్ టైమ్స్ లీడర్‌షిప్ సమ్మిట్‌లో ప్రధాని ఉగ్రవాదం, అభివృద్ధి, ప్రభుత్వ విధానాలపై కూలంకషంగా చర్చించారు. సదస్సు ప్రాంగణంలో ప్రదర్శించిన 26/11 ముంబయి పేలుళ్ల కథనాలను వీక్షించిన ఆయన ఆ ఘటనపై స్పందించారు. "ఈ రోజు నేను 26/11 దాడికి సంబంధించిన నివేదికలను ఎగ్జిబిషన్‌లో చూశాను. ఆ సమయంలో ఉగ్రవాదం భారతీయులకు పెద్ద ముప్పు. ప్రజలు సురక్షితంగా లేరని భావించారు. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. ఇప్పుడు ఉగ్రవాదులు తమ సొంత ప్రదేశాల్లో కూడా సురక్షితంగా లేరు. భయంభయంగా బతుకుతున్నారు. ఇక, వారు మనల్ని భయపెట్టలేరు" అని ఆయన అన్నారు.

ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు..

అనంతరం మోడీ తమ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం ఎప్పుడూ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని, ఓటు బ్యాంకు రాజకీయాలకు దూరంగా ఉందని అన్నారు. 'ప్రజల కోసం, ప్రజలచే అభివృద్ధి' అనేది తమ ప్రభుత్వ స్పష్టమైన లక్ష్యమన్నారు. తాము ప్రజా ప్రయోజనాల దిశలో మాత్రమే పయనిస్తున్నామన్నారు. భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ప్రధాని మోడీ అన్నారు. భారతదేశాన్ని సుసంపన్నమైన, అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యం, భారతీయులు తమ నమ్మకాన్ని అందించారని, ఆ నమ్మకాన్ని పూర్తి చిత్తశుద్ధితో నెరవేరుస్తున్నామని ఆయన అన్నారు. సోషల్ మీడియా ద్వారా వ్యాప్తి చెందుతున్న తప్పుడు సమాచారం, పుకార్లను కూడా ఆయన ప్రస్తావించారు.

యువతలో రిస్క్ తీసుకునే స్ఫూర్తి..

స్వాతంత్ర్యానంతరం భారతదేశంలో యువతలో రిస్క్ తీసుకునే స్ఫూర్తి కొరవడిందని, అయితే గత 10 ఏళ్లలో ఇది పూర్తిగా మారిపోయిందని ప్రధాని మోడీ తెలిపారు. ప్రస్తుతం భారతదేశంలో 1.25 లక్షలకు పైగా నమోదైన స్టార్టప్‌లు ఉన్నాయని, మన యువత దేశం గర్వించేలా చేయాలని ఎదురు చూస్తున్నారని ఆయన అన్నారు. తమ ప్రభుత్వం చేపట్టిన పారిశుధ్యం, ఉపాధి కల్పన పథకాలను కూడా ప్రధాని ప్రస్తావించారు. "మన దేశంలో మరుగుదొడ్లు నిర్మించాలనే ప్రచారం ప్రారంభించబడింది. ఈ పథకం పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడంలో మాత్రమే కాకుండా ఉపాధిని సృష్టించడం, ఆర్థిక వ్యవస్థను పెంపొందించడంలో సహాయపడింది. ఈ పథకం గౌరవం, భద్రతను అందిస్తుంది." అని తెలిపారు.

## శంషాబాద్ విమానాశ్రయంలో విమానానికి బాంబు బెదిరింపు

హైదరాబాద్,శంషాబాద్ విమానాశ్రయంలో విమానానికి బాంబు బెదిరింపు వచ్చింది. హైదరాబాద్ నుంచి బ్యాంకాక్ వెళ్లాల్సిన విమానం గేటు వద్దకు రాగానే బాంబు ఉందంటూ ఓ ప్రయాణికుడు అలజడి సృష్టించాడు. వెంటనే అప్రమత్తమైన సీఐఎస్ఎఫ్ సిబ్బంది అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఆ సమయంలో విమానంలో 136 మంది ప్రయాణికులు ఉన్నారు. విమానాన్ని ఐసోలేషన్ ప్రాంత్రానికి తీసుకెళ్లి తనిఖీలు చేశారు. ఎలాంటి బాంబూ లేదని తేల్చారు. గత కొన్నిరోజులుగా విమానాలకు నకిలీ బాంబు బెదిరింపులు వస్తున్న విషయం తెలిసిందే. శుక్రవారం నాగ్‌పూర్ విమానానికి కూడా బెదిరింపు వచ్చింది. అయితే అది ఉత్తదేనని నిర్ధారించారు. ఈ నెల 14న ముంబైలోని ఛత్రపతి శివాజీ మహరాజ్ అంతర్జాతీయ విమానాశ్రయానికి బాంబు బెదిరింపు రావడం అలజడి సృష్టించింది. గుర్తు తెలియని వ్యక్తి సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్) కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేశాడు. ముంబై నుంచి అజర్‌బైజాన్‌కు వెళ్తున్న విమానంలో మహమ్మద్ అనే వ్యక్తి బాంబులను తీసుకెళ్తున్నాడని హెచ్చరించాడు. దీంతో సీఐఎస్ఎఫ్, స్థానిక పోలీసులు ఎయిర్‌పోర్టు ప్రాంగణంలో తనిఖీలు నిర్వహించగా ఎలాంటి పేలుడు పదార్థాలు లభించలేదు. ఈ నేపథ్యంలో బెదింపులకు పాల్పడే వ్యక్తులపై విమాన ప్రయాణ నిషేధం విధించాలని పౌర విమానయాన శాఖ ఆలోచిస్తున్నది.

# ఫామ్‌హౌస్ కేసు దగ్గరకు వెళ్తున్న ఫోన్ ట్యాపింగ్ కేసు



హైదరాబాద్, ఫార్ములా వన్ ఈ రేసు స్కాంలో కేటీఆర్‌ను విచారణ చేయడానికి ఏసీబీ అధికారులు గవర్నర్ పర్మిషన్ అడిగారు. కానీ ఇప్పటి వరకూ అనుమతి రాలేదని చెబుతున్నారు. అరెస్టు నుంచి తప్పించుకోవడానికి బీజేపీ నేతలను కేటీఆర్ సంప్రదించారని ఇటీవల ఢిల్లీ పర్యటన అందుకేనని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. అది నిజమో కాదో కానీ కేటీఆర్ విచారణకు మాత్రం ఇంకా గవర్నర్ పర్మిషన్ రాలేదు.

బీజేపీపై ఒత్తిడి పెంచే వ్యూహం

బీఆర్ఎస్ విషయంలో బీజేపీ కాస్త సానుకూలంగా ఉండకుండా చూసేందుకు రేవంత్ రెడ్డి తన వంతు ప్రయత్నాలు విభిన్నంగా చేస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్ అంశంలో బీజేపీ నేతల్ని కేసీఆర్ ఇరికించారని అభిప్రాయాలు ఉన్న ఫామ్ హౌస్ కేసును రేవంత్ రెడ్డి వ్యూహాత్మకంగా బయటకు తీస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఆ ఎపిసోడ్‌లో ఉన్న నలుగురు మాజీ ఎమ్మెల్యేలతో పాటు మరో ఇద్దరు ముగ్గురు ఎమ్మెల్యేలను పోలీసులు నోటీసులు జారీ చేశారు. ఇందులో చిరుమర్తి లింగయ్య పోలీసుల ఎదుట హాజరయ్యారు. ప్రస్తుతం ట్యాపింగ్ కేసులో జైల్లో ఉన్న తిరుపతన్న ఫోన్ నెంబర్లు అడిగితే ఇచ్చాను కానీ ట్యాపింగ్ చేయించలేదన్నారు.

బీజేపీ అగ్రనేతల్ని టార్గెట్ చేసిన కేసీఆర్ ?

ఫామ్ హౌస్ కేసు సీబీఐకి వెళ్లింది. ఆ కేసు విచారణ మాత్రం సీబీఐ చేయడం లేదు. ప్రస్తుతం సుప్రీంకోర్టులో ఉంది. సీబీఐ విచారణపై సుప్రీంకోర్టు స్టే ఇవ్వలేదు. సీబీఐ సైలెంట్ అయిపోయింది. అది కేవలం ఎమ్మెల్యేల కొనుగోళ్ల కేసు మాత్రమే. అందులో ట్యాపింగ్ అంశం కూడా ఇమిడి ఉంది. ఇప్పుడు రేవంత్ ట్యాపింగ్ కోణంలో ఆ కేసును వెలుగులోకి తెస్తున్నారు. ఆ కేసు మొదట ట్యాపింగ్‌తో ప్రారంభమయిందని బీఆర్ఎస్ లో గుసగుసలు ఉన్నాయి. కొద్ది రోజుల క్రితం పోలీసులు ఈ ఫామ్ హౌస్ కేసు కూడా ట్యాపింగ్ వల్లే బయటపడిందని లీకులు ఇచ్చారు. ట్యాపింగ్ చేస్తున్న సమయంలో బీజేపీతో టచ్ లో ఉన్న ఎమ్మెల్యేల గురించి తెలిసిందని వారిని ట్రాప్ చేసి.. బీజేపీ పెద్దల్ని ఇరికించేందుకు కేసీఆర్ కుట్ర ఉన్నారని అంటున్నారు. కేసీఆర్ అధికారికంగా చాలా కీలకమైన డాక్యుమెంట్లు రిలీజ్ చేశారు. అవి ట్యాపింగ్ చేసి సేకరించినవేనని అప్పట్లోనే బీజేపీ ఆరోపించింది. ఈ క్రమంలో ఈ నలుగురు ఎమ్మెల్యేల విచారణ తర్వాత వేరే కోణంలో ఫామ్ హౌస్ కేసు వెలుగులోకి వస్తుందని భావిస్తున్నారు.

బీఎల్ సంతోష్‌ను అరెస్ట్ యత్నాలు విఫలం !

ఈ కేసు వెలుగు చూసినప్పుడు బీఎల్ సంతోష్ ను అరెస్టు చేసేందుకు కేసీఆర్ ప్రత్యేక విమానంలో పోలీసుల్ని పంపారని చెబుతున్నారు. అయితే అరెస్టు చేయలేకపోయారు. తర్వాత తెలంగాణకు వచ్చిన బీఎల్ సంతోష్ పరిణామాలను తప్పక ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఇప్పుడు బీజేపీ నేతతలు అవి మర్చిపోయారేమో అని చెప్పి రేవంత్ ఈ కేసు ద్వారా గుర్తు చేయాలని అనుకుంటున్నట్లుగా అర్థం చేసుకోవచ్చు. కేసీఆర్, కేటీఆర్ లపై చర్యలు తీసుకోకుండా బీజేపీ అడ్డుపడికుండా ఆయన ఈ వ్యూహాలు పన్నుతున్నారంటున్నారు. మరి రేవంత్ ప్రయత్నాలు ఫలిస్తాయా ?

## కశ్మీర్‌లో కురుస్తున్న మంచు

శ్రీనగర్, జమ్మూకశ్మీర్‌లోని పలు ప్రాంతాల్లో మంచు కురుస్తున్నది. కుప్వారా జిల్లాలోని మాచిల్ సెక్టార్‌లో, బందిపొరా జిల్లా లోని అప్పర్ రీచెస్‌లో, గురెజ్, తులైల్, కంజల్వాన్‌లలోని సరిహద్దు ఏరియాల్లో భారీగా మంచు కురుస్తున్నది. దాంతో కశ్మీర్ అందాలు మరింత రెట్టింపయ్యాయి. లోయలు, కొండలపైన తెల్లటి మంచు కురుస్తున్నది. చల్లని మంచు తెంపరులు కురుస్తూ పర్యాటకులకు కనువిందు చేస్తున్నాయి. బందిపొరా జిల్లాలోని పలు ప్రాంతాల్లో తెల్లటి మంచు దుప్పటి కప్పుకోవడంతో కశ్మీర్ అందాలు రెట్టింపయ్యాయి.

# అమరావతి తాగునీటి కోసం రూ.14.17 కోట్లు

అమరావతి,రాజధాని అమరావతిలో తాగునీటి సరఫరా కోసం రూ.14.17 కోట్ల రూపాయలతో రాష్ట్ర ప్రభుత్వం మూడు టెండర్లు పిలిచింది. శనివారం నుండి టెండర్లు దాఖలుచేసుకునే అవకాశం కల్పించారు. 30వ తేదీతో ఈప్రక్రియ ముగించనున్నారు. ప్రస్తుతం రాజధాని పరిధిలోని తుళ్లూరు మండల గ్రామాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. అనంతవరం, నెక్కల్లు, శాఖమూరు, ఐనవోలు వంటి గ్రామాల్లో నీటి సమస్య మరీ తీవ్రంగా ఉంది. తాజా టెండర్ల ప్రతిపాదన ప్రకారం హరిశ్చంద్రాపురం వద్ద కృష్ణానదిలో చిన్నబావి నిర్మించి అక్కడ నుండి ఇన్‌టేక్ వెల్ ద్వారా ఎ÷-లాంటులోకి తీసుకుని శుభ్రం చేసి, గ్రామాలకు సరఫరా చేసే విధంగా ఎ÷-లాను రూపొందించారు. దీనిలో బోరుపాలెం, దొండపాడు, పిచ్చుకలపాలెం, అనంతవరం, ఐనవోలు, రాయపూడి, కొండమరాజుపాలెం గ్రామాల్లో నీటిసరఫరాకు రూ.5.02 కోట్లను కేటాయించారు. మందడం, వెలగపూడి, మల్కాపురం, నేలపాడు, నెక్కల్లు, తుళ్లూరు, శాఖమూరు గ్రామాలకు నీటి సరఫరా అవసరమైన పైపులైన్ల ఏర్పాటు సదుపాయాలకు రూ.5.73 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేసి, దానికి అనుగుణంగా టెండరు పిలిచారు. పెనుమాక, కృష్ణాయపాలెం, బేతపూడి, నిడమర్రు, కురగల్లు, నవులూరు, ఎర్రబాలెం, నీరుకొండ గ్రామాల నీటి సరఫరాకు రూ.3.41 కోట్లు అంచనాతో పైపులైన్లు వేయాలని నిర్ణయించారు. ఈ పనులు సజావుగా పూర్తయితే రాజధాని పరిధిలో అత్యంత కీలకమైన తాగునీటి సమస్య కొలిక్కి వచ్చే అవకాశం ఉంది. దీనికోసం 45 కిలోమీటర్ల మెయిన్‌లైను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. అలాగే, 24 చోట్ల ట్యాపింగ్ పాయింట్లు పెట్టేలా నీటి సరఫరా ప్రణాళిక రూపొందించారు. దీనికోసం 56 కిలోమీటర్లమేర డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్కు(పైపులైన్లు) వేయాల్సి ఉంటుందని నిర్ణయించారు. తంలో రూపొందించిన ఎ÷-లానులో వైకుంఠపురం రిజర్వాయర్‌లో ఒక ఇన్‌టేక్‌వెల్, పెనుమాక రెవెన్యూ పరిధిలో కరకట్ట దిగువన మరొక ఇన్‌టేక్ వెల్ నిర్మించాలని ప్రతిపాదించారు. వాటి నుండి ట్యాపింగ్ పాయింట్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని ప్రతిపాదించారు. 2030 నాటికి ప్రకాశం బ్యారేజీ నుండి 303 ఎంఎల్‌డి (4.94 టిఎంసి), వైకుంఠపురం రిజర్వాయర్ నుండి 503 ఎంఎల్‌డి (6.48 టిఎంసి)ల నీరు అందుబాటులో ఉంటుందని అంచనా వేసి దానికి అనుగుణంగా ప్రణాళిక రూపొందించారు. అమరావతికి 2040 నాటికి 8.69 టిఎంసిలు, 2045 నాటికి 10.53 టిఎంసిలు, 2050 నాటికి 11.42 టిఎంసిల నీరు అవసరం ఉంటుందని గతంలో లెక్కగట్టారు.

# లగచర్ల ఘటనలో బీఆర్ఎస్ కుట్ర

హైదరాబాద్, లగచర్ల ఘటన బీఆర్ఎస్ పార్టీ కుట్రేనని, మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు రైతులను రెచ్చగొడుతున్నారని మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆరోపించారు. ఆర్థిక ఇబ్బందులూ ఉన్నా రైతులకు ఇచ్చిన ప్రతి మాట నిలబెట్టుకుంటామని అన్నారు.ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేసి తమకు అప్పగించారని విమర్శించారు. అయినా తాము నిధులు సమకూర్చుకుంటున్నామని చెప్పారు. హరీష్ రావు ఆందోళన పడాల్సిన అవసరం లేదన్నారు. ఈరోజు(శుక్రవారం) గాంధీభవన్‌లో మంత్రి శ్రీధర్ బాబు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "సన్నాలు పండించిన ప్రతీ రైతుకు బోనస్ ఇస్తాం. రైతులు ఎవరు చింతించవద్దు..అందరికీ బోనస్ ఇస్తాం. ధాన్యం సేకరించిన వారం రోజుల్లోపే రూ.500 బోనస్ ఇస్తాం.సూచనలు చేయండి కానీ దుష్ప్రచారం చేయకండి. ప్రభుత్వ అధికారులను తరిమి కొడతామని అగ్ర నేతలు చెప్పారు. అధికారులపై దాడి చేస్తే ఖండిచకుండా ఆహ్వానిస్తారా. కలెక్టర్ గ్రూప్ వన్ అధికారిని చంపే ప్రయత్నం జరిగిందా లేదా. ప్రజాస్వామికంగా మేము ముందుకు వెళ్తున్నాం. భయభ్రాంతులకు గురి చేస్తాం, యంత్రాంగాన్ని భయపెడతాం అంటే కరెక్టేనా. ప్రభుత్వాన్ని అస్థిర పరిచే కుట్ర జరుగుతోంది. బీఆర్ఎస్ , బీజేపీ కలిసి కుట్ర చేస్తున్నాయి" అని మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు విమర్శించారు.

# వరి సాగులో తెలంగాణ అగ్రస్థానం

హైదరాబాద్, వరి సాగు ఉత్పత్తిలో తెలంగాణ అగ్రస్థానంలో ఉందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. కోటీ 53లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడితో సన్న రకాలు 25నుంచి 40లక్షల ఎకరాలకు పెరిగిందని వివరించారు. తెలంగాణ ప్రభుత్వం సన్నాలకు బోనస్ ప్రకటించడమే అందుకు కారణమని అన్నారు. సంక్రాంతి నుంచి రేషన్‌తో సహా అన్ని హాస్టళ్లకు సన్న బియ్యం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. దొడ్డు రకం వరి సాగు 41లక్షల నుంచి 21 లక్షల ఎకరాలకు పడిపోయిందని చెప్పారు. రాష్ట్ర అవసరాలే కాకుండా ఇతర దేశాలకు ఎగుమతి అయ్యే అవకాశం ఉందన్నారు. 7411ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. అధికారం కోల్పోయిన పార్టీ అధికారం కోసం రైతుల ఆత్మ స్థైర్యం దెబ్బ తీసే ప్రయత్నం చేస్తున్నాయని మండిపడ్డారు. "అన్ని గ్రామ పంచాయితీల్లో కొనుగోలు కేంద్రాలు పెట్టం. వడ్లు ఆరపోసిన దగ్గర రైతులు ఆందోళన చేస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీలో ఆధిపత్య పోరు ఉండొచ్చు. రాష్ట్రంలో రెండో స్థానం కోసం బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల మధ్య ఆధిపత్య పోరు ఉండొచ్చు. మీ ఆధిపత్య పోరు కోసం రైతాంగాన్ని ఆందోళనకు గురిచేయొద్దు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన గైడ్ లైన్స్ ప్రకారమే మేము ధాన్యం కొనాలి. మీకు రైతుల మీద ప్రేమ ఉంటే గైడ్ లైన్స్ మార్చండి..కృత్రిమ ఆందోళనతో శునకానందం పొందడం సరికాదు. సబ్ కమిటీ రిపోర్ట్ వచ్చాక రైతు భరోసా ఇస్తాం. రైతులను ఇబ్బంది పెట్టే రాజకీయ క్రీడను పార్టీలు మానుకోవాలి" అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# తూర్పు కమెంగ్ జిల్లాలో దారుణం

ఇటానగర్, ఒక వ్యక్తి ఉన్మాదిగా ప్రవర్తించి హాస్పిటల్‌లో భార్య, కుమార్తెతోపాటు మరో వ్యక్తిని కత్తితో పొడిచి చంపాడు. పోలీసులతోపాటు మరి కొందరిపై కత్తితో దాడి చేశాడు. చివరకు అతికష్టం మీద ఆ వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. అరుణాచల్ ప్రదేశ్‌లోని తూర్పు కమెంగ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. సెప్పాలోని జిల్లా ఆసుపత్రిలో 40 ఏళ్ల నికమ్ సంగ్బియా చెలరేగిపోయాడు. ప్రస్తుతం ఎక్కడా కనిపించని సాంప్రదాయక కత్తి 'దావో'తో భార్య, కుమార్తె, మరో వ్యక్తిపై దాడి చేశాడు. కత్తితో పలుమార్లు పొడిచి వారిని చంపాడు. అక్కడున్న మరికొందరిపై కత్తితో దాడి చేసి గాయపర్చాడు. కాగా, ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు వెంటనే ఆ హాస్పిటల్‌కు చేరుకున్నారు. అదుపులోకి తీసుకునేందుకు ప్రయత్నించిన పోలీసులపై కూడా నికమ్ ఆ కత్తితో దాడి చేశాడు. దీంతో పలువురు పోలీసులు గాయపడ్డారు. చివరకు ఆ వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. హత్య సహా పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. గాయపడిన వారిని మరో హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉందని పోలీస్ అధికారి తెలిపారు.

# బుల్డోజర్ సంస్కృతిపై వేటు!



హైదరాబాద్,'చావుకి పెడితే లంఖణానికి వస్తార'ని నానుడి. కొన్నేళ్లుగా ప్రజాస్వామ్యంలో బుల్డోజర్ స్వామ్యాన్ని జొప్పించి మురిసి ముక్కలవుతున్నవారికి సర్వోన్నత న్యాయస్థానం కీలెరిగి వాత పెట్టింది. నేరం రుజువై శిక్షపడిన లేదా నిందితులుగా ముద్రపడినవారి ఆవాసాలను కూల్చటం రాజ్యాంగ విరుద్ధమని ప్రకటించింది. అలాంటి చేష్టలకు పాల్పడే ప్రభుత్వాధికారులు బాధితులకు పరిహారం చెల్లించటంతోపాటు వారి ఇళ్ల పునర్నిర్మాణానికయ్యే మొత్తం వ్యయాన్ని వ్యక్తిగతంగా భరించాల్సి వుంటుందని జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌ల ధర్మాసనం తేల్చిచెప్పింది. కూల్చివేతలకు ఏ నిబంధనలు పాటించాలో వివరించే మార్గదర్శకాలను విడుదల చేసింది. వీటిని ఉల్లంఘించే అధికారులపై కోర్టు ధిక్కార నేరం కింద చర్యలు తీసుకోవటంతోపాటు వ్యాజ్యాలు కూడా మొదలవుతాయని హెచ్చరించింది. 'ఇళ్లు కూల్చినప్పుడల్లా నిశిరాత్రిలో నడిరోడ్లపై చిన్నా రులూ, ఆడవాళ్లూ విలపిస్తున్న దృశ్యాలు అరాచకానికి ఆనవాళ్లుగా నిలుస్తున్నాయి' అని న్యాయమూర్తులు వ్యాఖ్యానించారు. ఒకప్పుడు అక్రమ నిర్మాణాల కూల్చివేతకు కొన్ని విధివిధానాలు పాటించేవారు. నోటీసులిచ్చి సంజాయిషీలు తీసుకుని ఆ తర్వాత చర్యలు ప్రారంభించేవారు. కీడు శంకించినవారు న్యాయస్థానాలను ఆశ్రయించటం, వారికి ఊరట దొరకటం కూడా రివాజే. తమకు నచ్చని అభిప్రాయాలున్నా, ఏదో ఉదంతంలో నిందితులుగా ముద్రపడినా వారి ఇళ్లూ, దుకాణాలూ కూల్చే పాపిష్టి సంస్కృతి ఇటీవలి కాలపు జాడ్యం. సినిమా భాషలో చెప్పాలంటే ఇది 'పాన్ ఇండియా' సంస్కృతి! దీనికి ఆద్యుడు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్. ఉత్తర ప్రదేశ్‌లో నేర సంస్కృతిని అరికట్టడంలో, సంక్షేమ పథకాలు అర్హులకు అందించటంలో ఆయన విజయం సాధించారని బీజేపీ చెబుతుంటుంది. కానీ అంతకన్నా 'బుల్డోజర్ బాబా'గా పిలిపించుకోవటం యోగికి, అక్కడి బీజేపీకి ఇష్టం. చూస్తుండగానే ఇది అంటువ్యాధిలా పరిణమించింది. మధ్యప్రదేశ్, గుజరాత్, ఉత్తరాఖండ్, జార?ండ్, కర్ణాటకల్లో బీజేపీ ప్రభుత్వాలు బుల్డోజర్లతో విధ్వంసానికి దిగాయి. మొన్నటి ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌లో దొడ్డిదారిన అధికారం చేజిక్కించుకున్నాక బాబు ఆధ్వర్యంలోని ఎన్డీయే ప్రభుత్వం విపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ కార్యాలయాలను బుల్డోజర్లతో కూల్చాలని చూసింది. ఒకటి రెండుచోట్ల ఆ పనిచేసింది కూడా. ఇక తమకు వ్యతిరేకంగా పనిచేశారన్న కక్షతో దిక్కూ మొక్కూలేని పేదల ఇళ్లు సైతం ఇదే రీతిలో ధ్వంసం చేసింది. రాజస్థాన్‌లో 2022లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండగా బీజేపీ ఏలుబడిలో ఉన్న రాజ్‌గఢ్ మున్సిపాలిటీ పరిధిలో ఈ దుశ్చర్య చోటు చేసుకుంది. మహారాష్ట్రలో శివసేన%-%కాంగ్రెస్%-%ఎన్సీపీ కూటమి సర్కారు హయాంలో నిందితుల ఇళ్లనూ, దుకాణాలనూ కూల్చారు. కేంద్రం మాటే చెల్లుబాటయ్యే ఢిల్లీలో జహంగీర్‌పురా ప్రాంతంలో మతఘర్షణలు జరిగినప్పుడు అనేక ఇళ్లూ, దుకాణాలూ నేలమట్టం చేశారు. బాధితులు సుప్రీంకోర్టు ఉత్తర్వులు పొందేలోగానే విధ్వంసకాండ పూర్తయింది. 2020 నుంచి ముమ్మరమైన ఈ విష సంస్కృతిపై సర్వోన్నత న్యాయస్థానం హెచ్చరిస్తూనే వచ్చింది. 'నిందితులు మాత్రమే కాదు, శిక్ష పడినవారి ఇళ్లను సైతం కూల్చడానికి లేదు. ఈ విషయంలో చట్టనిబంధనలు పాటించి తీరాలి' అని స్పష్టం చేసింది. కానీ ఆ చేష్టలు తగ్గిన దాఖలా లేదు. చుట్టూ మూగేవారు 'ఆహా ఓహో' అనొచ్చు. అవతలి మతంవారి ఇళ్లు, దుకాణాలు కూలుతున్నాయంటే తన్మయత్వంలో మునిగే వారుండొచ్చు. ఆఖరికి ఇళ్లు కూల్చిన ఉదంతాల్లో పాలుపంచుకున్న అధికారులు విందులు చేసుకున్న ఉదంతాలు కూడా వెల్లడయ్యాయి. కానీ సమాజంలో అరాచకం ప్రబలకూడదన్న ఉద్దేశంతో రాజ్య వ్యవస్థ ఏర్పడినప్పుడూ... రాజ్యాంగమూ, చట్టాలూ ఉన్నప్పుడూ... రాజ్యవ్యవస్థే తోడేలుగా మారితే దిక్కెవరు? సుప్రీంకోర్టు వద్దుగాక వద్దని చెప్పాక కూడా ఈ పోకడ ఆగలేదంటే ఏమను కోవాలి? ఒక వ్యక్తి నిజంగా తప్పు చేశాడనుకున్నా అతని కుటుంబమంతా అందుకు శిక్ష అనుభవించి తీరాలన్న పట్టుదల నియంతృత్వ పోకడ కాదా? సుప్రీంకోర్టు 95 పేజీల్లో ఇచ్చిన తీర్పు ఎన్నో విధాల ప్రామాణికమైనదీ, చిరస్మరణీయమైనదీ. 'ఇల్లంటే కేవలం ఒక ఆస్తి కాదు... అది కొందరు వ్యక్తుల, కుటుంబాల సమష్టి ఆకాంక్షల వ్యక్తీకరణ. అది వారి భవిష్యత్తు. వారికి స్థిరత్వాన్నీ, భద్రతనూ చేకూరుస్తూ, సమాజంలో గౌరవం తీసుకొచ్చేది. ఇలాంటి ఇంటిని బలవంతంగా తీసుకోవాలంటే ముందుగా ఇతర ప్రత్యామ్నాయాలేవీ లేవని అధికారులు విశ్వసించాలి' అని న్యాయమూర్తులు వ్యాఖ్యానించిన తీరు అమానవీయత నిండిన పాలకులకు ఏమేరకు అర్థమైందో సంశయమే. ఆ మాటెలా వున్నా కఠిన చర్యలుంటాయన్న హెచ్చరిక వారిని నిలువరించే అవకాశం ఉంది. దేశంలో దిక్కూ మొక్కూలేని కోట్లాదిమంది సామాన్యులకు ఊరటనిచ్చే ఈ తీర్పులో హిందీ భాషా కవి ప్రదీప్ లిఖించిన కవితకు కూడా చోటు దక్కింది. దాని సారాంశం %-% 'ఇల్లు, పెరడు ప్రతి ఒక్కరి స్వప్నం. ఆ కలను కోల్పోవడానికి సిద్ధపడతారా ఎవరైనా?' బ్రిటన్ న్యాయకోవిదుడు లార్డ్ డెన్నింగ్ చేసిన వ్యాఖ్యలను కూడా తీర్పులో ఉటంకించారు. 'రాజ్యా ధికారాన్ని ధిక్కరించి అతి సామాన్యుడు వేసుకున్న గుడిసె చిరుగాలికే వణికేంత బలహీనమైనది కావొచ్చు. ఈదురుగాలికి ఇట్టే ఎగిరిపోవచ్చు. దాన్ని వర్షం ముంచెత్తవచ్చు. కానీ చట్టనిబంధన అనుమతిస్తే తప్ప ఆ శిథిల నిర్మాణం వాకిలిని అతిక్రమించటానికి ఇంగ్లండ్ రాజుకు సైతం అధికారంలేదు' అని లార్డ్ డెన్నింగ్ అన్నారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలు చూశాకైనా తమపై ఏ స్థాయిలో విశ్వాసరాహిత్యం ఏర్పడిందో ప్రభుత్వాలు గ్రహించాలి. నీతిగా, నిజాయితీగా, రాజ్యాంగానికి అనుగుణంగా పాలించటం నేర్చుకోవాలి.

# ఇక అమెరికా వీసా కష్టమే!



వాషింగ్టన్:అమెరికా అధ్యక్షునిగా డొనాల్డ్ ట్రంప్ 'అమెరికా ఫస్ట్' అనే నినాదంతోనే రెండోసారి విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఈసారి తన ప్రభుత్వ విధానాల్లో వలసదారుల విషయంలో కఠినంగానే వ్యవహరించవచ్చనే ఊహాగానాలు వెలువడుతున్నాయి. ముఖ్యంగా హెచ్1బి వీసా విషయంలో కఠినమైన నిబంధనలు అమలులోకి తెస్తారని భావిస్తున్నారు. దేశాలన్నిటికన్నా అమెరికాయే తమ భవిష్యత్ గమ్యస్థానంగా భారతీయ యువత కలలు కంటుంటారు. చదువుల కోసం, అక్కడ ఉపాధి కోసం తహతహలాడుతుంటారు. అయితే ఈ విధంగా వలస జీవితాన్ని కోరుకునే వారికి ట్రంప్ విధానాలు అడ్డంకి కావచ్చున్న ఆందోళనలు చెలరేగుతున్నాయి. ఏటా దాదాపు 10,000 మంది హెచ్1బి వీసా హోల్డర్లతో పాటు 60,000 నుంచి 70,000 మంది విద్యార్థులు అమెరికాకు వస్తుంటారు. వీరిలో 80% కంటే ఎక్కువ మంది యువత ఐటి, ఫైనాన్స్ సంస్థల్లో పని చేస్తున్నారు. హెచ్1బి ప్రోగ్రామ్‌ను ట్రంప్ మొదటి నుంచి వ్యతిరేకిస్తూనే ఉన్నారు. అమెరికాలోని సంస్థలు వృత్తిలో నైపుణ్యం కలిగిన ఇతర దేశాలకు చెందిన వారిని హెచ్1బి వీసా ద్వారా రప్పించుకుని తాత్కాలికంగా పనిచేయించుకుంటాయి. ఇదంతా నాన్ ఇమ్మిగ్రెంట్ ప్రక్రియ. ఇప్పుడు ట్రంప్ ఈ హెచ్1బి వీసా ప్రక్రియపై ఆంక్షలు విధించవచ్చని భావిస్తున్నారు. ఈ విధంగా ట్రంప్ ఆంక్షలు విధిస్తే అమెరికాలోని భారత ఐటి సంస్థలు, ఉద్యోగులకు కష్టాలు తప్పవని ఎస్‌బిఐ తన నివేదికలో పేర్కొంది. వర్క్ వీసాల విషయంలో ట్రంప్ ఇమ్మిగ్రేషన్ నిబంధనలను మరింత కట్టుదిట్టం చేస్తే వీసా నిబంధనల్లో చెప్పుకోతగిన మార్పులు వస్తాయి. మన దేశం నుంచి అమెరికాకు వెళ్లడానికి ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలకు సంబంధించి హెచ్1బి వర్క్ పర్మిట్, ఎఫ్1 స్టూడెంట్ వీసా, విజిటర్ వీసా, హెచ్ 4 డిపెండెంట్ వీసా, హెచ్3 వీసా, 1 వీసా, 01 వీసా, పివీసా, ఆర్1 రెలీజియన్ వీసా ఈ విధంగా అనేక నాన్‌ఇమ్మిగ్రెంట్ వీసాల ద్వారా అమెరికాకు వెళ్తుండటం పరిపాటిగా వస్తోంది. ఇప్పుడు ఈ వీసా నిబంధనలను పటిష్టం పేరుతో ట్రంప్ కఠినం చేస్తే ఈ అవకాశాలు చాలావరకు తగ్గిపోతాయి. ముఖ్యంగా భారత్‌లోని ఐటి ప్రొఫెషనల్స్‌కు సమస్యలు ఎదురవడమే కాకుండా ఐటి కంపెనీల ఖర్చులు పెరుగుతాయన్న ఆందోళన వినిపిస్తోంది. అమెరికాలో పనిచేస్తున్న భారత ఐటి కంపెనీల నియామక సామర్థ్యాలపై ట్రంప్ ఆంక్షల ప్రభావం తీవ్రంగా ఉండవచ్చు. దీనివలన అమెరికాలో స్థానికంగా ఉద్యోగాల కోసం భారత సంస్థలు అత్యధికంగా వనరులను కేటాయించాల్సి ఉంటుంది. ఇది కంపెనీల లాభాలపై ప్రభావం చూపుతుందని ఎస్‌బిఐ నివేదిక పేర్కొంది. అమెరికా ఫస్ట్ అన్న ఆశయానికి ఈ హెచ్1బి ప్రక్రియ దెబ్బతీస్తుందని ట్రంప్ అభిప్రాయం. ఆయన మొదటి దఫా అమెరికాను పాలించినప్పుడు వీసా తిరస్కరణలు అత్యధికంగా పెరిగాయి. అప్పుడు జారీ చేసిన నాన్‌ఇమ్మిగ్రెంట్ వీసాల సంఖ్య ఏడాదికి దాదాపు 10 లక్షల చొప్పున ఉన్నాయి. 2023లో దాదాపు 14 లక్షల మంది భారతీయులు హెచ్1బి వీసాను పొందారు. దీనికి తోడు ఇటీవల అమెరికా తీసుకున్న నిర్ణయం భారతీయ కుటుంబాలకు చెందిన వేలాది మంది పిల్లల భవిష్యత్‌కు త్రిశంకు స్వర్గంగా మారింది. చిన్న వయసులోనే తల్లిదండ్రులతో కలిసి అమెరికాకు వచ్చినవారు అక్కడే పెరిగి, చదువులు పూర్తి చేసుకుని తమకు 21 ఏళ్లు రాగానే అమెరికా ప్రభుత్వం వారిని స్వదేశానికి దయచేయండి అని చెప్పడం వివాదాస్పదంగా తయారైంది. ఇదిలా ఉండగా, అమెరికాలో ఆశ్రయం పొందడానికి దరఖాస్తులు చేసుకున్న వారి సంఖ్య ఏటేటా పెరుగుతోంది. యుఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోం ల్యాండ్ సెక్యూరిటీ సమాచారం ప్రకారం 2021లో భారతీయుల నుంచి వచ్చిన దరఖాస్తుల సంఖ్య 4330 గా ఉండగా, 2023 నాటికి ఈ సంఖ్య 41,330 కి పెరిగింది. మొత్తమ్మీద 202123 మధ్య ఈ దరఖాస్తుల పెరుగుదల అత్యధికంగా ఉండడం గమనార్హం. అమెరికాలో ఆశ్రయం కోసం 2021లో 63,340 దరఖాస్తులు రాగా, వీటిలో 16,550 మందికి ఆశ్రయం కోసం అనుమతులు లభించాయి. 2023 నాటికి ఈ విధమైన దరఖాస్తుల సంఖ్య ఏకంగా 4,56,750 కి పెరిగింది. ఇందులో 54,350 మందికి మాత్రమే అనుమతి లభించింది. యుఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ ఏజెన్సీ సమాచారం ప్రకారం గత ఏడాది అక్టోబర్ నుంచి ఈ ఏడాది సెప్టెంబర్ మధ్య కాలంలో ఎలాంటి అధికారిక ధ్రువీకరణ పత్రాలు లేకుండా అమెరికాలో అక్రమంగా ప్రవేశించడానికి ప్రయత్నించే వారిలో దాదాపు 29 లక్షల మంది దొరికిపోయారు. ఇలా పట్టుబడిన వారిలో భారతీయులు 90,415 మంది వరకు ఉండడం గమనార్హం. ఈ పరిస్థితుల నేపథ్యంలో ట్రంప్ ప్రభుత్వం ఎలాంటి విధానాలు తీసుకుంటుందో చర్చనీయాంశంగా మారింది.

# ఇస్రోకు ఆర్థిక మద్దతు అంతంత మాత్రంగానే..?

న్యూఢిల్లీ, చంద్రయాన్, మంగళ్‌యాన్‌లతో సామాన్యులను సైతం సైన్స్ వైపు ఆకర్షించిన భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో)కు ఆర్థిక మద్దతు అంతంత మాత్రంగానే ఉంది. 2014-2024 మధ్య కాలంలో మన దేశ జీడీపీకి అంతరిక్ష రంగం నుంచి 60 బిలియన్ డాలర్లు సమకూరింది. జాతీయ రోదసి దినోత్సవం సందర్భంగా కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ గురువారం విడుదల చేసిన నివేదిక ప్రకారం, రోదసి రంగంలో 400కుపైగా ప్రైవేట్ కంపెనీలు ఉన్నాయి. వీటి వల్ల 6.3 బిలియన్ డాలర్ల రెవెన్యూ వస్తుండగా, 47 లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభించాయి. ప్రపంచంలో అతి పెద్ద రోదసి ఆర్థిక వ్యవస్థల్లో మన దేశం ఎనిమిదో స్థానంలో ఉంది. 2024నాటికి మన దేశ అంతరిక్ష ఆర్థిక వ్యవస్థ విలువ సుమారు రూ.6,700 కోట్లు. ప్రపంచ అంతరిక్ష ఆర్థిక వ్యవస్థలో ఇది 2-3 శాతం కాగా, వచ్చే దశాబ్దానికి దీనిని 10 శాతానికి పెంచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అయితే నాసా బడ్జెట్ కన్నా ఇస్రో బడ్జెట్ 15 రెట్లు ఎక్కువ. ఇస్రోను స్థాపించి 55 ఏండ్లు అవుతున్నది. ఈ మొత్తం కాలంలో ఇస్రో పెట్టుబడులు నాసా ఒక ఏడాది బడ్జెట్ కన్నా తక్కువ. ఇస్రో ప్రస్తుత వార్షిక బడ్జెట్ సుమారు 1.6 బిలియన్ డాలర్లు కాగా, నాసా వార్షిక బడ్జెట్ 25 బిలియన్ డాలర్లు. ఇస్రో చైర్మన్ సోమనాథ్ ఇటీవల కర్ణాటక విద్యార్థులతో మాట్లాడుతూ, అంతరిక్ష రంగంలో భాగస్వాములైన దేశాలతో ఆధిపత్యం కోసం పోరాడటం కన్నా దేశానికి సేవ చేయడంపైన మాత్రమే ఇస్రో దృష్టి సారించిందన్నారు.

# పినాకా రాకెట్ లాంచర్‌ను పరీక్షించిన డీఆర్‌డీఓ

న్యూఢిల్లీ, పినాకా రాకెట్ లాంచర్‌ను శుక్రవారం డీఆర్డీవో విజయవంతంగా పరీక్షించింది. ప్రపంచవ్యాప్తంగా ఆ వెపన్ సిస్టమ్‌కు డిమాండ్ ఉన్న నేపథ్యంలో.. అడ్వాన్స్‌డ్ గైడెడ్ వెపన్ సిస్టమ్‌ను డీఆర్డీవో డెవలప్ చేసింది. పినాకా ఆయుధ వ్యవస్థకు చెందిన రేంజ్, కచ్చితత్వాన్ని, స్థిరత్వాన్ని, ఫైరింగ్ రేట్‌ను పరీక్షించారు. ప్రొవిజినల్ స్టాఫ్ క్వాలిటేటివ్ రిక్వైర్మెంట్స్ ట్రయల్స్‌లో భాగంగా పినాకా వెపన్ సిస్టమ్‌ను టెస్ట్ చేశారు. పినాకా లాంచర్ల ద్వారా 12 రాకెట్లను ఫైరింగ్ చేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. మేకిన్ ఇండియా ఉత్పత్తికి రక్షణ శాఖ ఊతం ఇస్తున్న సందర్భంగా ఇతర దేశాలు ఆ వెపన్ సిస్టమ్‌పై ఆసక్తి చూపుతున్నాయి. పినాకా మల్టీ బారెల్ రాకెట్ లాంచర్ పై ఫ్రాన్స్ ఆసక్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. అమెరికాకు చెందిన హిమార్స్ సిస్టమ్‌తో సమానంగా పినాకా వెపన్ సిస్టమ్‌ను పోల్చుతున్నారు. రక్షణ ఉత్పత్తుల్లో పినాకా ఎగుమతి రికార్డు సృష్టించనున్నది. ఆర్మేనియా తొలుత వీటి కోసం ఆర్డర్ ఇచ్చింది. ఆర్మీని బలోపేతం చేసుకునేందుకు ఫ్రాన్స్ కూడా ఆ వెపన్ సిస్టమ్‌పై ఇంట్రెస్టింగ్‌గా ఉన్నది. మరికొన్ని వారాల్లో ఆ సిస్టమ్‌ను టెస్ట్ చేయనున్నట్లు ఫ్రాన్స్ తెలిపింది. శివుడి విల్లును పినాకం అని పిలుస్తారు. ఆ పేరుతో రాకెట్ సిస్టమ్‌ను డెవలప్ చేశారు. భారత ఆర్మీ వద్ద ఉన్న రష్యన్ గ్రాడ్ బీఎం-12కు రీప్లేస్మెంట్‌గా ఈ రాకెట్ సిస్టమ్‌ను తయారు చేశారు. 1999లో కార్గిల్ యుద్ధ సమయంలో దీన్ని వినియోగించారు. వ్యూహాత్మకంగా ఎత్తు ప్రదేశాల్లో ఉన్న పాకిస్థాన్ స్థావరాలను పికానా సిస్టమ్ ద్వారా పేల్చివేశారు. ఆర్మమెంట్ రీసర్చ్ అండ్ డెవలప్మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్ ఈ పినాకా రాకెట్ సిస్టమ్‌ను డెవలప్ చేసింది. మల్టీ బారల్ రాకెట్ సిస్టమ్‌లో రెండు పాడ్స్ ఉంటాయి. వీటిల్లో ఆరేసి రాకెట్లను నింపుతారు. ఆ తర్వాత కేవలం 44 సెకన్లలోనే ఆ 12 రాకెట్లను ఫైర్ చేస్తారు. 700 %ఇ% 500 మీటర్ల ఏరియా ఆ ఫైరింగ్‌తో నేలమట్టం అవుతుంది. ఆ సిస్టమ్‌లో ఉన్న బ్యాటరీ మొత్తం 72 రాకెట్లను ఫైర్ చేయగలదు.

# ఢిల్లీలో క్షీణించిన వాయు నాణ్యత

న్యూఢిల్లీ, దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్ర స్థాయికి చేరింది. వాయు నాణ్యత అత్యంత దారుణంగా క్షీణించింది. మూడవ రోజు వరుసగా సీవియర్ కేటగిరీ నమోదు చేసింది. ప్రపంచంలో అత్యంత కలుషితమైన రెండవ నగరంగా ఢిల్లీ నిలిచింది. ఢిల్లీలో ఇవాళ ఉదయం ఏడు గంటలకు ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 498గా నమోదు అయ్యింది. పాకిస్థాన్‌లోని లాహోర్‌లో ఎయిర్ క్వాలిటీ 770గా రికార్డు అయ్యింది. ఢిల్లీలోని జహంగీర్‌పురి, బవానా, వాజిర్పూర్, రోహిణి, పంజాబీ బాగ్ ప్రాంతాల్లో అత్యధిక స్థాయిలో కాలుష్యం నమోదు అయ్యింది. ఢిల్లీలోని పాలమ్, సఫ్దార్‌జంగ్‌లో 500ఎం, 400ఎం విజిబులిటీ నమోదు అయ్యింది. ఢిల్లీలో కాలుష్యం తీవ్రంగా ఉన్న నేపథ్యంలో.. ఆ రాష్ట్ర సీఎం ఆతిషి ఇవాళ తన ఎక్స్ అకౌంట్‌లో ప్రకటన చేశారు. ప్రైమరీ స్కూళ్ల పిల్లలకు క్లాసులు ఆన్‌లైన్‌లోనే కొనసాగనున్నట్లు ఆమె తెలిపారు. మరో వైపు విజిబులిటీ సరిగా లేని కారణంగా విమానాలు, రైళ్ల రాకపోకలకు జాప్యం ఏర్పడుతోంది.

# హడలెత్తిస్తున్న అరెస్టులు...

హైదరాబాద్,టెక్నాలజీ రాకెట్ వేగంతో దూసుకుపోతున్న ఈ రోజుల్లో అంతే స్థాయిలో సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయి. రోజురోజుకూ కొత్త పుంతలు తొక్కుతున్నాయి. ఇటీవల కాలంలో డిజిటల్ అరెస్ట్ కేసుల సంఖ్య విపరీతంగా పెరుగుతోంది. డిజిటల్ అరెస్ట్ అంటే ఏంటి.. ఒక్కసారి డిజిటల్ అరెస్ట్ అయితే ఏం జరుగుతుంది. ఎలా బయటపడాలి అనే అవగాహన అతి తక్కవ మందికి మాత్రమే ఉంది. దీంతో లక్షలాది రూపాయలు మోసపోవడమే కాదు ఒక్కోసారి ప్రాణాలు కోల్పుతున్న ఘటనలు కూడా ఉన్నాయి. మీ ఫోన్‌కు ఓ తెలియని నెంబర్ నుంచి కాల్ వస్తుంది. కాల్ లిఫ్ట్ చేసిన వెంటనే అవతలి వ్యక్తి మీతో మాట్లడుతూ.. మీ పేరుతో ముంబై ఎయిర్ పోర్టు నుంచి విదేశాలకు ఓ పార్సిల్ బుక్ అయిందని అందులో డ్రగ్స్ ఉన్నాయని చెప్తారు. ఇలా ఎప్పటి నుంచి డ్రగ్స్ పంపుతున్నారంటూ భయపెట్టే ప్రయత్నం చేస్తారు. అలా మీతో మాట్లడుతూ మిమల్ని పోలీస్ అధికారులు ఇంట్రాగేట్ చేస్తారు. లైన్‌లో ఉండండి కాల్ కట్ చేయొద్దు, ఎవరికీ చెప్పొద్దంటూ మొదలు పెడతారు. ఈ కాల్ ఏకంగా గంటలు, రోజుల తరబడి సాగుతుంది. మీరు ఓ గదిలోనే బంధిగా, కదలకుండా ఒంటరిగా ఉండేలా చేస్తుంది. ఈ కాల్‌లోనే మీ వ్యక్తిగత వివరాలు, బ్యాంక్‌లో బ్యాలెన్స్ అన్ని తెలుసుకుంటారు నేరగాళ్లు. మీ బ్యాంక్ అకౌంట్ ఖాళీ అయ్యేవరకూ మీతో మాట్లాడుతుంటారు. కేవలం ఫోన్ కాల్‌లో మాట్లడుతూనే పని కానిచ్చేస్తారు. అడిగితే మీరు కదిలితే చిక్కులు తప్పవని హెచ్చరించి అడుగు తీసి అడుగు వేసే పరిస్థితి లేకుండా చేస్తారు. ఏం చేసినా వీడియో కాల్‌లో ఉండి మాత్రమే చేయాలని షరతులు పెడతారు. చివరకు వాష్‌రూమ్‌కి వెళ్లాలన్నీ వీడియో కాల్‌లో ఉంటూనే చేయాలి. దీన్నే డిజిటల్ అరెస్ట్ అంటారు.పోలీస్ స్టేషన్ అంటనే భయం అందుకే పోలీసు ఉన్నతాధికారులతో భయపెడతారు. డ్రగ్స్ పార్సిల్ అంటూ హడావిడి చేస్తారు. మీకు తెలియి భయాన్ని పరిచయం చేసి దిక్కు తోచని స్థితిలోకి నెట్టేస్తారు. ఇలా ఉక్కిరిబిక్కిరి చేసి నిలువు దోపిడీ చేస్తారు. గుట్టుచప్పుడు కాకుండా లూటీ చేస్తారు. ఇలాంటి కాల్స్ వస్తే 1930 నెంబర్‌కి కాల్ చేయాలని సూచిస్తున్నారు పోలీసులు. ఆ కేటుగాళ్ల సంగతి మేం చూసుకుంటాం అంటున్నారు సైబర్ క్రైమ్ పోలీసులు. మోసపోయి తరువాత ఫిర్యాదు చేయడం సరే. ఈ ఫెడెక్స్ కాల్స్ నుంచి మోసపోక ముందే ఎలా తప్పించుకోవాలనేదానిపై తక్కువ మందికే మాత్రమే అవగాహన ఉంది. ఇలా స్పామ్ కాల్స్ వచ్చినప్పుడు వాటిని లిఫ్ట్ చేయకుండా లైట్ తీసుకోవాలని చెబుతున్నారు టెక్ నిపుణులు. ఒకవేళ లిఫ్ట్ చేసినా కంగారుపడాల్సి పనిలేదని భరోసా ఇస్తున్నారు. ఏఐ టెక్నాలజీ యుగంలో ఈ డిజిటల్ అరెస్ట్ వెనుకున్నవాళ్లను గుర్తించడం ఎందుకు కష్టంగా మారుతోంది. వీళ్లంతా ఎవరు, ఎక్కడి నుంచి కాల్స్ చేస్తారు. వీరిని పట్టుకోవడం, పోయిన సొత్తు రికవరీ చేయడం ఎందుకు కష్టంగా మారుతోందనే సందేహాలు సర్వసాధారణం. డబ్బు సంపాదించడం చాలా కష్టం, కోల్పోవడానికి నిమిషం చాలు. జాగ్రత్తగా లేకుంటే చేటు తప్పదని అంటున్నారు సైబర్ నిపుణులు. సెల్‌ఫోన్ చేతిలో ఉన్నంత వరకు మనకు ప్రమాదం పొంచి ఉందని సైబర్ నిపుణుడు నల్లమోతు శ్రీధర్ అంటున్నారు. ఏమరపాటుగా ఉంటే చిక్కులు తప్పవని హెచ్చరిస్తున్నారు. టెక్నాలజీ వాడటమే కాకుండా దాని వల్ల వచ్చే అనర్థాలపై కూడా కాస్త అవగాహన ఉండాలని సూచిస్తున్నారు.'డిజిటల్ అరెస్ట్, సైబర్ కేటుగాళ్లు నార్త్ ఇండియాలోని జామ్ తారా అనే ప్రదేశం నుంచి ఇలాంటి ఫేక్ కాల్స్ చేస్తారు. సాఫ్ట్ వేర్ కంపెనీ తరహాలో ఇలాంటి మోసగాళ్లకు ట్రైనింగ్ ఇస్తూ బాధితుల నుంచి ఎలా డబ్బులు దోచుకోవాలో, పోలీసు అధికారుల్లా ఎలా మాట్లాడాలో పూర్తి స్థాయి ట్రైనింగ్ ఇస్తారు. గతంలో మీరు షాపింగ్ మాల్ కూపన్స్, లక్కీడ్రా కూపన్స్ కోసం ఇచ్చిన మొబైల్ నెంబర్లను ఈ సైబర్ నేరగాళ్లకు థర్డ్ పార్టీ ద్వారా చేరిపోతాయి. అందుకే మీ ఫోన్ నెంబర్లు ఇచ్చే ముందు ఓసారి ఈ నేరాలను దృష్టిలో పెట్టుకోవాలి.' అని హెచ్చరిస్తున్నారు.

# కాంగ్రెస్ విజయోత్సవ వేడుకలకు రంగం సిద్ధం



హైదరాబాద్,తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి చేసుకుంటున్న క్రమంలో విజయోత్సవాలు ఘనంగా నిర్వహించబోతున్నారు. ఏడాదిలో ప్రభుత్వం సాధించిన విజయాలు, చేపట్టిన కార్యక్రమాలు తదితరాలను ఫోకస్ చేస్తూ కార్యక్రమాలను రూపొందిస్తున్నారు. డిసెంబర్ 7వ తేదీకి రేవంత్ సర్కారు ఏర్పడి ఏడాది కావొస్తున్న నేపథ్యంలో.. ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర వ్యాప్తంగా పండుగ వాతావరణంలో ప్రజా పాలన విజయోత్సవాలు నిర్వహించాలని నిర్ణయించింది ప్రభుత్వం. ఈమేరకు ప్రజాపాలన-విజయోత్సవాలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష చేశారు. ప్రజాపాలన-విజయోత్సవాల్లో శాఖలవారీగా, విభాగాల వారీగా ప్రభుత్వం తొలి ఏడాదిలో సాధించిన విజయాలను, చేపట్టిన కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సీఎం ఆదేశించారు. ఈసందర్భంగా డిసెంబర్ 9 వరకు ప్రజాపాలన విజయోత్సవాలపై చేపట్టే కార్యక్రమాలను సీఎంకు అధికారులు వివరించారు. ఈ నెల 19న వరంగల్ వేదికగా.. 22 జిల్లాల్లో ఇందిరా మహిళాశక్తి భవనాలకు శంకుస్థాపన చేస్తారు. విజయోత్సవాల్లో భాగంగా వరంగల్, కరీంనగర్.. మహబూబ్‌నగర్ జిల్లాల్లో సీఎం రేవంత్ బహిరంగ సభలు నిర్వహిస్తున్నారు. ఇక డిసెంబర్ 7,8,9 తేదీల్లో విజయోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేలా ప్లాన్ చేసింది. డిసెంబర్ 7న ట్యాంక్‌బండ్‌పై , 8న సచివాలయంలో .. 9న నెక్లెస్ రోడ్‌లో విజయోత్సవ వేడుకలు జరపనున్నారు. విజయోత్సవాల్లో భాగంగా డిసెంబర్ 9న సచివాలయంలో తెలంగాణతల్లి విగ్రహావిష్కరణ చేయనున్నారు. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు రాష్ట్రవ్యాప్తంగా మహిళలను ఆహ్వానించాలని నిర్ణయించారు. మహిళా సాధికారత, రైతుల సంక్షేమాన్ని సభల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాలని ప్రభుత్వం భావిస్తోంది. అలాగే నియోజకవర్గాల వారీగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించింది. దీంతో రాష్ట్రమంతా పండుగ వాతావరణం నెలకొననుంది.

# హైదరాబాద్‌ను వేధిస్తున్న ట్రాఫిక్

హైదరాబాద్, విశ్వ నగరంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ ప్రధానంగా ట్రాఫిక్, వరదల సమస్యలను ఎదుర్కొంటోంది. నిత్యం ట్రాఫిక్ సమస్యలు తీవ్రంగా మారాయి. అలాగే వర్షాకాలంలో చిన్నపాటి వర్షానికే రోడ్లు నదులను తలపిస్తున్నాయి. ఈ రెండు అంశాలపై రేవంత్ సర్కార్ తీవ్రంగా ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. ట్రాఫిక్‌పై ఇప్పటికే చర్చ నడుస్తోంది. రోడ్లపైకి రోజూ వందలాదిగా కొత్త వాహనాలు రావడం కూడా తలనొప్పిగా మారింది. అలాగే ఇరుకు రోడ్లు కూడా ఇక్కట్ల పాటు చేస్తున్నాయి. ఈ క్రమంలో అవసరమైన చోట అండర్ పాస్‌లో, బ్రిడ్జిలు, రోడ్డు వెడల్పు వంటి కార్యక్రమాలు చేయాలని నిపుణులు సూచిస్తున్నారు. దీనిని ట్రాఫిక్ పోలీస్ విభాగం పరిశీలిస్తోంది. యూటర్న్‌లు కూడా తీవక్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. తార్నాక యూ టర్న్ తొలగించాలని ఇటీవలే నిర్ణయించారు. అలాగే ఆర్టీసీ క్రాస్ రోడ్డు వద్ద కూడా యూటర్న్ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోంది. దీనిని కూడా తొలగించాలని కోరుతున్నారు. ఇలా నగరంలో అనేక చోట్ల, ప్రధానంగా మెట్రోల వద్ద యూటర్న్‌లు ట్రాఫిక్ కష్టాలను పెంచుతున్నాయి. ఇకపోతే వరదనీరు నేరుగా మూసీలో కలవకుండా నాలాలన్నీ ఆక్రమణలకు గురయ్యాయి. ఇప్పటికే మైడ్రా వీటిని పరిశీలించి నివేదిక సిద్దంచేసింది. ఈ క్రమంలో ఆక్రమణల తొలగింపు, నాలాల విస్తరణ వంటి చర్యలను తీసుకోవాల్సి ఉంది. ఈ క్రమంలో వరద ముప్పు నుంచి హైదరాబాద్ మహా నగరాన్ని రక్షించేందుకు మహా ప్రణాళిక సిద్ధమవుతోంది. నగరంలో మూసీకి ఇరువైపులా 15 వరకూ చెరువులు ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. వరద నీటిని తొలుత ఈ చెరువుల్లోకి, అక్కడ నుంచి మూసీలోకి మళ్లించడం ద్వారా వరద ముప్పును ఎదుర్కోవచ్చనే అలోచనతో ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. హైదరాబాద్‌లో ఇప్పటికే అనేక చెరువులు కబ్జాకు గురయ్యాయి. ఉన్నవాటిల్లో పూడిక పేరుకుపోయింది. చెరువుల్లోకి కలిసే నాలాలూ పూడిపోయాయి. అందుకే చెరువుల ప్రస్తుత సామర్థ్యం, వాటి పునరుద్ధరణకు తీసుకోవాల్సిన చర్యలపైనా అధ్యయనం చేస్తున్నారు. చెరువులకు చేరిన నీరు మూసీలో కలిసేలా వ్యూహరచన చేస్తున్నారు. మూసీ సుందరీకరణ పథకానికి ఇది ఊతమిస్తుందని అధికార వర్గాలు



తెలిపాయి. నగరపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ కార్యాచరణ ప్రణాళిక రూపొంది స్తోంది. 2050 అవసరాలను దృష్టిలో ఉంచుకొని వివిధ అంశాలపై రూపొందిస్తున్న మహా ప్రణాళికలో వరద మళ్లింపే కీలకమైనది. ఫిబ్రవరి నెలాఖరుకల్లా ఈ ప్రణాళిక సిద్ధం కానుందని సమాచారం.గతంలో ఎన్నడూ లేని విధంగా ఉన్నట్లుండి ఒకేసారి కుండపోత వర్షం కురుస్తుండడంతో నగర రోడ్లు నదులను తలపిస్తు న్నాయి. వరదపోయే మార్గాలు మూసుకుపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది. గతంలో హైదారాబాద్,ఇటీవల విజయవాడలో జరిగిన వరద బీభత్సం తెలిసిందే. 2020 సంవత్సరంలో హైదరాబాద్ కూడా ఇలానే వరదలతో వణికిపోయింది. రాబోయే రోజుల్లో ఇలాంటి పరిస్థితులు మరింతగా ఉండే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో వరదల నుంచి హైదరాబాద్‌ను రక్షించేందుకు నగరపాలక పరిపాలన, పట్టణాభివృద్ధిశాఖ ప్రణాళిక సిద్ధం చేస్తోంది. 2050 నాటికి అవుటర్ రింగు రోడ్డు పరిధిలో అభివృద్ధి చెందే నగరం అవసరాలను దృష్టిలో ఉంచుకొని రూపొందిస్తున్న ఈ ప్రణాళికలో వరద మళ్లింపు కీలకమైనది. హైదరాబాద్‌లో ఇప్పుడున్న నాలా వ్యవస్థ రోజుకి 8 సెంటీమీటర్ల వర్షాన్ని మాత్రమే తట్టుకోగలదు. ఒక్క వర్షానికే హైదరాబాద్‌లోని లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం అవుతున్నాయి. రోజుల తరబడి బురదతో జనం అల్లాడిపోయారు.

# చివరిదశకు మహారాష్ట్ర ఎన్నికల పోరు

అమరావతి, మహారాష్ట్ర ఎన్నికల ప్రచారం చివరి దశకు చేరింది. ప్రచార గడువు పద్దెనిమిదో తేదీన సాయంత్రం ముగియనుంది. సమయం ముగియడంతో పెద్ద ఎత్తున సభలు, సమావేశాలు నిర్వహించడానికి బీజేపీ నేతలు ఏర్పాట్లు చేశారు. మరోమారు అక్కడ అధికారం సాధించేందుకు బిజెపి తనముందున్న అన్ని అస్త్రాలను వినియోగిస్తోంది. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ తరపున ఎన్డీఏ నేతలు రంగంలోకి దిగుతున్నారు. చంద్రబాబుతో పాటు పవన్ కల్యాణ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు మహారాష్ట్ర వెళ్తున్నారు. శని, ఆదివారాల్లో పవన్ కల్యాణ్ నాందేడ్‌తో పాటు ఇతర ప్రాంతాల్లో విస్తృతంగా ప్రచారం చేయనున్నారు. మహారాష్ట్రలో తెలుగు వారు ఉన్న పలు ప్రాంతాల్లో పవన్ కల్యాణ్ ప్రచారం సాగనుంది. నాందెడ్‌లో తెలుగు మూలాలున్న ప్రజలు ఎక్కువగా ఉన్నారు. అందుకే వీరిని ఆకట్టుకునేందుకు పవన్ కల్యాణ్‌తో ప్రచారం చేయించాలని నిర్ణయించారు. పవన్ కల్యాణ్ నాందేడ్ ప్రాంతంలో మొత్తం మూడు బహిరంగసభల్లో పాల్గొంటారు. ఇతర ప్రాంతాల్లోనూ వారి పర్యటన ఉంటుంది. పవన్ కల్యాణ్‌తో పాటు మంత్రి సత్యకుమార్ కూడా ఈ ప్రచారంలో పాల్గొంటారు. నాందేడ్‌కు బీజేపీ తరపున ఎన్నికల ఇంచార్జ్‌గా ఏపీ బీజేపీ ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి వ్యవహరిస్తున్నారు. పవన్ కల్యాణ్ ప్రచారం అంశాన్ని సోషల్ మీడియాలో ధృవీకరించారు. ఏపీ బీజేపీ ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి గత నెల రోజులుగా నాందేడ్‌లోనే బీజేపీ ఎన్నికల ప్రచారాన్ని సమన్వయం చేసుకుంటున్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ సహా బీజేపీ ముఖ్య నేతలు అంతా ఇప్పటికే ఒక విడత నాందేడ్‌లో ప్రచారం పూర్తి చేశారు. పవన్ కల్యాణ్,



సత్యకుమార్ నాందేడ్ ప్రాంతంలో మూడు సభల్లో పాల్గొంటారు. ఇతర ప్రాంతాల్లోనూ విస్తృతంగా ప్రచారం చేస్తారు. పవన్, సత్యకుమార్ ప్రచారం వల్ల బీజేపీ విజయావకాశాలు మరింత మెరుగుపడి అభ్యర్థుల మెజార్టీలు భారీగా పెరుగుతాయని ఎన్నికల ఇంచార్జ్ విష్ణువర్ధన్ రెడ్డి ధీమా వ్యక్తం చేస్తున్నారు. నాందేడ్ ప్రాంత అభివృద్ధి, అక్కడి ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని బీజేపీ కూటమి చేసిన కృషి ఇక్కడి ప్రజలు మరోసారి బీజేపీ కూటమిని ఆదరిస్తారని నమ్మకం వ్యక్తం చేస్తున్నారు. నాందేడ్ ఎన్నికల ఇంచార్జిగా బీజేపీ నాయకత్వం బాధ్యతలు అప్పగించిన తర్వాత నెల రోజులుగా అక్కడ ప్రచారాన్ని సమన్వయం చేసుకుంటున్నానని బీజేపీ విజయం ఎలాంటి డౌట్ లేదని ఆయన అంటున్నారు.

# మోదీకి బిగ్ షాక్.. ఎన్నికలకు ముందు అధికార మహాయుతి కుటమిలో విభేదాలు



ముంబై:మహారాష్ట్ర ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో అధికార మహాయుతి కూటమిలో విభేదాలు రావడం దుమారం రేపుతోంది. యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ చేసిన వ్యాఖ్యలే ఇందుకు కారణం కావడం గమనార్హం. ఇంతకీ ఏం జరిగిందో తెలియాలంటే ఈ ఆర్టికల్ చదవండి.మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు దగ్గరికొస్తున్నాయి. ఈ సమయంలో మహాయుతి కూటమిలో విభేదాలు రావడం దుమారం రేపుతోంది. ఇటీవల ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ చేసిన వ్యాఖ్యలే ఇందుకు కారణం కావడం గమనార్హం. ఇటీవల మహారాష్ట్రలో ఎన్నికల ప్రచారంలో భాగంగా యోగీ ఓ నినాదం ఇచ్చారు. ప్రజలను ఉద్దేశిస్తూ 'బాటేంగే తో కటేంగే' (విడిపోతే పడిపోతాం) అని అన్నారు. ఈ నినాదాన్ని డిప్యూటీ సీఎం అజిత్ పవార్ తీవ్రంగా వ్యతిరేకించారు. పవార్ తీరుపై మరో డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ కూడా తీవ్రంగా స్పందించారు. ఈ నినాదాన్ని అజిత్ పవార్ అర్థం చేసుకోవాలని సూచించారు. దీంతో అధికార మహాయుతీ కూటమిలో ప్రస్తుతం ప్రకంపనలు రేపుతున్నాయి. ఇక వివరాల్లోకి వెళ్తే.. మహారాష్ట్రలో బీజేపీ స్టార్ ప్రచారకర్తగా యోగీ ఆదిత్యనాథ్ ఎన్నికల ర్యాలీల్లో పాల్గొన్నారు. ఇటీవల ఓ ర్యాలీలో ప్రజలనుద్దేశిస్తూ మాట్లాడుతూ.. విడిపోతే పడిపోతాం అనే అర్థం ఇచ్చేలా నినాదం చేశారు. గతంలో కూడా ఈయన పలుసార్లు ఈ నినాదాన్ని వాడారు. అయితే ఈ వ్యాఖ్యలపై సొంత నేతల నుంచే వ్యతిరేకత వస్తోంది. యోగీ వ్యాఖ్యలపై అజిత్ పవార్ తీవ్రంగా స్పందించారు. ఈ నినాదాన్ని నేను సమర్థించను. ఇప్పటికే చాలాసార్లు దీని గురించి చెప్పాను. ఈ నినాదం ఝార?ండ్, ఉత్తరప్రదేశ్ లాంటి రాష్ట్రాల్లో పనిచేస్తుందేమో కానీ.. అంబేద్కర్ సూత్రాలు పాటించే మహారాష్ట్ర నేలపై దీనికి స్థానం లేదని అన్నారు. మరోవైపు బీజేపీ నేత పంకజ ముండే కూడా ఈ నినాదాన్ని వ్యతిరేకించారు. అయితే తాజాగా అజిత్ పవార్ చేసిన వ్యాఖ్యలపై బీజేపీ నేత, డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ కూడా స్పందించారు. " అజిత్ పవార్ కొన్ని దశాబ్దాల పాటుగా హిందూ వ్యతిరేక సిద్ధాంతాలతో పనిచేశారు. అందుకే ఇంకా ఆయనపై మాజీ మిత్రుల (కాంగ్రెస్‌ను ఉద్దేశిస్తూ) ప్రభావం ఉన్నట్లు కనిపిస్తోంది. ప్రజల నాడిని అర్థం చేసుకునేందుకు ఆయనకు ఇంకా కొంత సమయం పడుతుందని" ఫడ్నవీస్ అన్నారు. ఎన్నికలకు ముందు ఇలా అధికార మహాయుతీ కుటమిలో విభేదాలు రావడం రాజకీయంగా చర్చనీయాంశమవుతోంది. ఇదిలాఉండగా.. మహారాష్ట్రలో నవంబర్ 20న ఎన్నికలు జరగనుండగా.. 23న ఝార?ండ్‌తో పాటు ఓట్ల లెక్కింపు జరగనుంది.

# బండి సంజయ్‌కు నెట్ లేదు.. వర్క్ లేదు..

హైదరాబాద్,ంవంత్‌రెడ్డి, బండి సంజయ్ (ఆర్ఎస్) బ్రదర్స్ బంధం ఫెవికాల్ బంధంలా మరింత గట్టిగా మారిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ విమర్శించారు. రేవంత్‌రెడ్డికి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి సంజయ్ సహాయ మంత్రిగా మారారని ఆరోపించారు. లగిచర్లలో గిరిజన రైతులను అక్రమంగా అరెస్టు చేసి చిత్రహింసలకు గురిచేసిన ఘటనపై సంజయ్ ఎందుకు నోరువిప్పడం లేదని నిలదీశారు. తెలంగాణభవన్‌లో కేపీ వివేకానంద మీడియాతో మాట్లాడుతూ.. సొంత పార్టీ ఎంపీ డీకే అరుణను లగిచర్ల గ్రామానికి వెళ్లకుండా పోలీసులు అడ్డుకుంటే సంజయ్ ఎందుకు మాట్లాడలేదు? లగిచర్లలో గిరిజన రైతులను అరెస్టు చేస్తే ఏం చేస్తున్నారు? అని ప్రశ్నించారు.రేవంత్‌రెడ్డి, బండి సంజయ్ కలిసి బీఆర్ఎస్ పార్టీని లేకుండా చేయాలని చూస్తున్నారని కేపీ వివేకానంద మండిపడ్డారు. కేసీఆర్ నాయకత్వాన్ని బలహీనపర్చాలనే ఉద్దేశంతో ఆయన కుటుంబంపై బీఆర్ఎస్, బీజేపీ బురదచల్లుతున్నారని మండిపడ్డారు. గల్లీలో కుస్తీ.. ఢిల్లీలో దోస్తీ బంధాన్ని బీఆర్ఎస్ అనేకమార్లు నిరూపించిందని చెప్పారు. మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి 11 నెలలుగా ఆటవిక పాలన సాగిస్తున్నారని మండిపడ్డారు. తన మార్కు ఒక్క మంచి పని కూడా చేయలేకపోయారని ఫైరయ్యారు.రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ ఒకటి అయ్యాయని, రేవంత్, సంజయ్ ఆర్ఎస్ బ్రదర్స్‌లాగా



పని చేస్తున్నారని కేపీ వివేకానంద విమర్శించారు. కొడంగల్ అగ్నిగుండంగా మారితే సంజయ్ ఎక్కడ నిద్రపోయారు? ముఖం ఎక్కడ పెట్టుకున్నారు? అని నిలదీశారు. కేటీఆర్ బామ్మర్ది గృహ ప్రవేశ ఘటనపై తనకు నెట్‌వర్క్ ఉన్నదని తక్షణమే స్పందించిన సంజయ్‌కి నెట్ లేదు వర్క్ లేదు వర్త్ లేదు.. అని ఎద్దేవాచేశారు. కేటీఆర్‌ను వ్యక్తిగతంగా రేవంత్‌రెడ్డి, బండి సంజయ్ టార్గెట్ చేస్తున్నారని మండిపడ్డారు. సొంత అల్లుడి కోసం రేవంత్ రెడ్డి కొడంగల్‌లో రైతుల భూములు లాకున్నారని విమర్శించారు.

# వైకాపా హయాంలో ఆర్థిక అరాచకం



అమరావతి, ఆర్థిక ఉగ్రవాది పాలన వల్ల ఎపి ఎంతగా నష్టపోయిందో..ఎంతగా వెనక్కి వెళ్లిందో గత ఐదేళ్లలో చూశామని ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. రాష్టాన్ని తిరిగి గాడిలో పెట్టేందుకు అనేక ఇబ్బందులు పడుతున్నాం అని అన్నారు. కొత్త ప్రభుత్వం పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టేందుకు వీలు లేకుండా చేశారని మండిపడ్డారు. బడ్జెట్‌పై ఆయన శాసనసభలో సమాధానం ఇస్తూ 'ఐదేళ్ల పాటు రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం సృష్టించారని మండిపడ్డారు. గత ప్రభుత్వం చేసిన అప్పులను ఎలా పిలవాలో అర్థం కావట్లేదు. ఐదేళ్లలో ప్రతి శాఖలోనూ ఆర్థిక అరాచకమే జరిగింది. దేనికీ సరైన లెక్కలు, జమా ఖర్చులు లేవు. గత ప్రభుత్వం అంకెల గారడీతో అన్ని వ్యవస్థలను అస్తవ్యస్తం చేసింది. కేంద్ర ప్రభుత్వ సంస్థలను తప్పుదారి పట్టించింది. ఇప్పటికీ అంకెలగారడీ చేసి ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారని దుయ్యబట్టారు.వైకాపా హయాంలో పారిశ్రామికవేత్తలు పక్క రాష్టాలకు పారిపోయారు. చంద్రబాబు వచ్చాక మళ్లీ అనేక మంది వస్తున్నారు. అమరావతి విధ్వంసం.. విశాఖ భూ దోపిడీ మీ అరాచకం కాదా? సంక్షేమం.. అభివృద్ధి.. బ్యాలెన్స్ చేసుకుంటూ బ్జడెట్ ప్రవేశపెట్టాం. రాష్టానికి పరిశ్రమలు తెచ్చేందుకు మంత్రి లోకేశ్ కృషి చేస్తున్నారు. అమెరికా పర్యటనలో ఆయన 90 మంది పారిశ్రామికవేత్తలను కలిశారని పయ్యావుల కేశవ్ తెలిపారు. గతంలో కాంట్రాక్టర్ల బిల్లులను పెండింగ్‌లో పెట్టారు. గత ప్రభుత్వ వైఖరితో అనేక మంది కాంట్రాక్టర్లు ఆత్మహత్య చేసుకున్నారు. పిల్లలకు ఇచ్చే చిక్కీల బిల్లులు కూడా పెండింగ్‌లో పెట్టారు. ఫీజు రీయంబర్స్ చేయక పోవడంతో కళాశాలల విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వలేదు. మేం వచ్చాక సర్టిఫికెట్లు ఇప్పించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. గత ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులను పూర్తిగా పక్కన పెట్టింది. పోలవరం పనులు నిలిపివేసి డయాఫ్రమ్ వాల్ విధ్వంసానికి కారణమయ్యారు. రోడ్ల మరమ్మతులు కూడా చేపట్టలేదు. సూట్‌కేస్ కంపెనీలు.. బ్రీఫ్‌కేస్ కంపెనీలు.. క్విడ్ ప్రో కో పదాలు పరిచయం చేశారు. గత పాలకులు చేసిన ఇసుక, మద్యం మాఫియా అందరికీ తెలుసన్నారు. చట్టసభల అనుమతి లేకుండా రూ.634 కోట్లు ఖర్చు చేసినట్లు కాగ్ చెప్పింది. అనుమతి లేని ఖర్చులు ఎవరి కోసం చేశారు? ఎందుకు చేశారు? అమరావతికి ఇచ్చిన రూ.15 వేల కోట్లు అప్పుగానా లేక గ్రాంటా అనేది కేంద్రమే చెపుతుందన్నారు. గత ప్రభుత్వంలో ఢిల్లీకి వెళ్లారంటే వారి వ్యక్తిగత కేసుల కోసమే అని విమర్శించారు. వైసీపీ సర్పంచులు ఉన్న చోట కూడా ఆయా గ్రామాలకు రూ.1450 కోట్లు అందించామని మంత్రి పయ్యావుల కేశవ్ సమాధానం ఇచ్చారు. చివరకు చిన్న పిల్లల చిక్కీల బకాయిలు రూ.175 కోట్లు పెట్టి వెళ్లారన్నారు. రహదారులకు రూ.810 కోట్లు కేటాయించామని తెలిపారు. ఒకటో తేదీన ఉద్యోగలకు జీతం అనేది మర్చిపోయిన ఉద్యోగులకు మేలు చేశామని తెలిపారు. రైల్వేజోన్ కు త్వరలోనే భూమి పూజ చేయిస్తామని వెల్లడించారు. 55 వేల కోట్ల జాతీయ రహదారిని రెండున్నరేళ్లలో పూర్తిచేయాలని నిర్ణయించామన్నారు. కేంద్రం డివెల్యూషన్‌లో రూ.5700 కోట్లు అధనంగా ఈసారి వచ్చిందన్నారు. ప్రతి ఢిల్లీ పర్యటన ఏదో ఒక లబ్దిని కలుగజేస్తోందని తెలిపారు. క్యాన్సర్‌పై అవగాహనతోపాటు స్కీనింగ్‌కు నిర్ణయం తీసుకున్నామన్నారు. దళిత విద్యార్దులకు నీట్ కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు.

# ఎమ్మెల్సీ సీటు.. ఎవరికి లక్కీ చాన్స్? బీఆర్ఎస్‌లో గట్టి పోటీ..

హైదరాబాద్,త్వరలో తెలంగాణ శాసనమండలిలో 9స్థానాలు ఖాళీ కాబోతున్నాయ్అనే నేను ఎమ్మెల్సీగా అనేందుకు అధికార, విపక్షాల్లో నేతలు ఎవరి ప్రయత్నాలు వాళ్లు మొదలుపెట్టారు. వీటిలో ఒకే ఒక్క స్థానం గులాబీ పార్టీకి దక్కనుంది. దీంతో ఆ సీటు దక్కించుకుబోయే అదృష్టవంతుడు ఎవరా అని.. కారు పార్టీలో జోరుగాచర్చ జరుగుతోంది. ఇంతకీ ఆ ఒక్క స్థానానికి పోటీ పడుతోంది ఎవరు.. కేసీఆర్ మనసులో ఎవరి పేరు ఉంది..పెద్దల సభలో మరికొన్ని నెలల్లో పలువురు ఎమ్మెల్సీల పదవీకాలం ముగియనుంది. శాసనసభ్యుల కోటా, పట్టభద్రులు, ఉపాధ్యాయ నియోజకవర్గాల నుంచి ఎన్నికైన నేతల పదవీకాలం కంప్లీట్ కానుంది. వీరిలో గులాబీ పార్టీకి చెందిన మహమూద్ అలీ, సత్యవతి రాథోడ్, శేరి సుభాష్ రెడ్డి, ఎగ్గే మల్లేశం పదవీకాలం పూర్తికాబోతోంది.ఎంఐఎం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మీర్జా రియాజ్ ఉల్ ఎఫెన్దీపట్టభద్రుల నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న జీవన్ రెడ్డి%ౌ% ఉపాధ్యాయ నియోజకవర్గాల నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న నర్సిరెడ్డి, రఘోత్తమ్ రెడ్డి పదవీకాలం పూర్తి కానుంది. శాసనసభ్యుల సంఖ్యా బలంపరంగా.. అధికార పార్టీకి మెజారిటీ స్థానాలు దక్కే అవకాశాలు ఉన్నాయ్. రెండు స్థానాలకు బీఆర్ఎస్ అభ్యర్థులను ఎంపిక చేసే చాన్స్ ఉంది.

ఇప్పటి నుంచే చర్చలు మొదలు

ఎమ్మెల్యే కోటాలో పదవీకాలం పూర్తవుతున్న నలుగురు గులాబీ నేతల్లో కేసీఆర్ కు అత్యంత సన్నిహితులైన శేరి సుభాష్ రెడ్డి, మహముద్ అలీ ఉన్నారు. ఐతే త్వరలో ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ అవుతుండగా.. వచ్చే ఏడాది జరిగే ఎన్నికలపై గులాబీ పార్టీలో ఇప్పటి నుంచే చర్చలు మొదలయ్యాయ్. శాసనసభ్యుల సంఖ్యాపరంగా.. రెండు స్థానాలకు బీఆర్ఎస్ అభ్యర్థులను ఎంపిక చేసే చాన్స్ ఉంది. ఐతే పది మంది ఎమ్మెల్యేలు.. బీఆర్ఎస్కు గుడ్ బై చెప్పడంతో.. ఒకే ఒక్క స్థానం మాత్రమే గులాబీ పార్టీ దక్కించుకోనుంది.ఆ ఒక్కరు ఎవరన్నది ఇప్పుడు పార్టీలో చర్చకు దారి తీస్తోంది. ఈ స్థానాన్ని ఎవరికీ కట్ట పెట్టాలన్న దానిపై%ౌ% పార్టీ ఒక సూత్రప్రాయ నిర్ణయానికి వచ్చినట్లు ప్రచారం



జరుగుతోంది. బీసీలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని.. ఈ మధ్యపార్టీ సంకేతాలు పంపుతోంది. దీంతో బీసీలకు ఈ స్థానాన్ని కేటాయించే అవకాశం ఉందన్న చర్చ జరుగుతోంది. బీసీ సామాజికవర్గానికి చెందిన దాసోజు శ్రవణ్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. గవర్నర్ కోటాలో ప్రభుత్వం నామినేట్ చేసినా గత గవర్నర్ ఆమోదం తెలుపకపోవడంతో శ్రవణ్ కు శాసనమండలి అవకాశం దక్కలేదు.

భారీగా ఆశలు

ఎంబీసీ, ఎస్సీ, మైనారిటీ వర్గాలకు చెందిన నేతలు కూడా ఈ స్థానంపై భారీగా ఆశలు పెంచుకున్నారు. మైనారిటీ సామాజికవర్గానికి చెందిన వారిలో%ౌ% మాజీ హోం మంత్రి మహమ్మద్ అలీ మరోసారి తనకే అవకాశం దక్కుతుందని ధీమాతో ఉన్నట్లు తెలుస్తోంది. గతంలో ఎమ్మెల్సీ పదవులు హామీని పొందిన పలువురు నేతలు కూడా.. తమకు ఈ విడత అవకాశం కల్పించాలని కేసీఆర్ ను కోరుతున్నట్లు తెలుస్తోంది.దేవిప్రసాద్, ఎర్రోళ్ల శ్రీనివాస్ సహా మరికొంతమంది కూడా శాసనమండలి పదవిపై భారీగా ఆశలు పెట్టుకున్నారని గులాబీ పార్టీలో చర్చ జరుగుతుంది. ఒక్క స్థానం మాత్రమే పార్టీకి దక్కే అవకాశం ఉండడంతో ఎన్నికల షెడ్యూల్ వచ్చిన తర్వాత పరిస్థితులకు అనుగుణంగా కేసిఆర్ నిర్ణయం తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయని పార్టీలో చర్చ జరుగుతోంది.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com